10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వరుసగా మూడో రోజు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి శ్రీ పొంగూరి నారాయణ, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి , నాయకులు అధికారులతో కలిసి విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో మంగళవారం ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. జక్కంపూడి కాలనీలో 90 శాతం నీళ్లు బయటకు వెళ్లగొట్టడంతో పాటు అన్ని ఇళ్లకు నిత్యవసర వస్తువులు అందజేశారని బాధితులు తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించినందున, ఇళ్లలోని మోటార్లను రిపేరు చేస్తే నీటి సమస్య తీరుతుందని మంత్రి దృష్టికి తెచ్చారు. రిపేర్ల కోసం ప్రత్యేకంగా సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని, అప్పటివరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సురక్షితనీటిని వాడుకోవాలని మంత్రి సూచించారు. వరదల దృష్ట్యా వైరల్ ఫీవర్స్ ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున, మందులు ఇతర వస్తువులతో కూడిన కిట్లను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తుండగా నేతలు వాటిని పరిశీలించారు. ఇంకా అవసరమైన మందులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచుకొని వైద్యసేవలు అందించాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నీళ్లు బయటకు వెళ్ళగొట్టే ప్రక్రియ మంగళవారం సాయంత్రానికి పూర్తవుతుందని, రేపటికల్లా బురద తొలగించి శానిటేషన్ కార్యక్రమాలు పూర్తి చేస్తామని చెప్పారు. మొత్తం 32 డివిజన్లకు గాను 28 డివిజన్లలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయన్నారు. మిగిలిన నాలుగు డివిజన్లలోనూ ఒకట్రెండు రోజుల్లో సహాయ కచర్యలన్నీ పూర్తవుతాయని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో, కందుకూరు ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నేతలు సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. బాధితుల కోసం ఎమ్మెల్యే చేతుల మీదుగా విరాళాలు అందజేస్తున్నారు.


## వరద బాధితులకు మండల తెలుగు తమ్ముళ్ల విరాళాలు

మంత్రి స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ ని కలిసి చెక్కులు అందజేసిన నాయకులు



**పొన్నలూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**


విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున రూ.81,000, పసల వెంకట్రావు రూ. 50,000, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ.50,000 చెక్కులను అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ... సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.



## దాతల సహాయం మరువలేనిది

-ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

- బాధితుల సహాయార్థం వచ్చిన విరాళాల చెక్కులను మంత్రి నారాయణ కి అందజేత
- విరాళాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు సెప్టెంబర్ 11:**


వరద బాధితులకు సహాయం చేయాలన్న సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున దాతలు విరాళాలు అందిస్తున్నారు. అందులోభాగంగా బుచ్చి మండలం నాయకులు, వ్యాపార వేత్తలు రూ.4 లక్షల రూపాయలు విరాళం చెక్కును బుధవారం విజయవాడలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి అందించారు. విరాళాలు అందించిన వారిలో బుచ్చిరెడ్డిపాలెం వవ్వేరు బ్యాంక్ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సూరా ప్రదీప 50 వేలు, దామరమడుగు జక్కా వెంకయ్య చారిటెబుల్ ట్రస్ట్ తరఫున సుంకర అధినారయణ, బెల్లకొండ లక్ష్మయ్య 2 లక్షలు, రేబాల గ్రామం ఎమ్ .కే రియల్ ఎస్టేట్ తరఫున భువనేశ్వర్ మురళి కృష్ణ, దర్శి మాల కొండయ్య, మారంపూడి జగదీష్ 1.5 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్‌కు అందించారు. ఈ నేపథ్యంలో సంబంధిత చెక్కులను దాతల తరఫున ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణకి అందించారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలబడిన నాయకులకు, వ్యాపారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నాయకులు ముంగమూరు చైతన్య, హనీష్, బెజవాడ వంశీరెడ్డి తదితరులు ఉన్నారు.

## దోర్నాల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటన

**పెద్ద దోర్నాల పెన్‌పవర్ సెప్టెంబర్ 11**

మండలంలోని రామచంద్రకోట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి జామ పంటను సాగుచేస్తున్న అంబటి తిరుపతి రెడ్డి కి సంబంధించిన పొలంను పరిశీలించి రైతుతో మాట్లాడడం జరిగింది. జామ పంట వలన ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది తదితర వివరాలను కలెక్టర్, రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ జామ పంట సాగుకు సంబందించిన ప్లాంటేషన్ కు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుకు మూడు సంవత్సరాలకు గాను 4.57 లక్షల రూపాయలు వంద శాతం సబ్సిడీ తో మంజూరు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం 2.34 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఎపిడి శ్రీమతి నిర్మల, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా జాతీయ ఉపాధి హామీ పథకం పటిష్టం గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎపిడీ ను ఆదేశించారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా చిన్న దోర్నాల గ్రామం వద్ద దెబ్బతిన్న తీగలేరు వాగు సప్టా ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న దోర్నాల గ్రామం వద్ద ఎండిపోయిన బోరు బావికి వాటర్ రీఛార్జ్ నిర్మాణానికి చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. పడిన వర్షం నీటిని బోరు బావులకు రీ ఛార్జ్ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ పెద్దదోర్నాల జూనియర్ కళాశాలను సందర్శించి మొక్కలు నాటి, కళాశాల ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఈ ఆవరణంలో ఇంటర్మీడియట్, డిగ్రీ క్లాసులు జరుగుచున్నవని, అదనపు గదులు అవసరమని కళాశాల ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు.. పలు విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను సంబందిత ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు అందించడంలో అనేక పిర్యాధులు వస్తున్నాయని, వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ సహదీత్ వెంకట త్రినాగ్, యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, తహసీల్దార్ శ్రీమతి శాంతి, ఎంపీడీవో నాసారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు బట్టు సుధాకర్



రెడ్డ. అంబటి వీరారెడ్డి. మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మాబు. రావి క్రింది సుబ్బరత్నం బిజెపి పార్టీ మండల కన్వీనర్ సురవరం చిన్న వీరారెడ్డి కొప్పుల సుబ్బారెడ్డి. సోమేపల్లి శేఖర్. దొడ్డ శేషాద్రి. బీసీ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్. జనసేన మండల కన్వీనర్ కేతి మురళి తెలుగుదేశం పార్టీ నాయకులు మహా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈసీ చాణిక్య. సంబంధిత శాఖల అధికారులు తదితరులు






పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం -సీడీపీఓ టీ.అరుణ

## చెంచిరెడ్డిపాలెంలో పౌష్టికాహార మాసోత్సవాలు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఐసీడీఎస్ సీడీపీఓ టీ.అరుణ అన్నారు. ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి మండలంలోని గుడ్లూరు-2 సెక్టార్ లోని చెంచిరెడ్డిపాలెం-2 అంగన్వాడీ సెంటరులో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమము ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ సీడీపీఓ అరుణ పాల్గొని గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు, చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురుంచి తెలియజేశారు. గర్భవతులకు, బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత గురించి కూడా క్లుప్తంగా తెలిపారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రత, చిరుధాన్యాలు గురించి సీడీపీఓ తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహర పదార్థలు గురించి సూపర్వైజర్ కామేశ్వరి తెలిపారు. ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, పాలపదార్థ్యాలతో పాటు సజ్జలు, రాగులు, జొన్నలు తదితర చిరుదాన్యాలను ఎక్కువగా, తీసుకొనవలెనన్నారు. వీటన్నింటినీ ఆహారంగా తీసుకొనడం వలన పౌష్టికాహార లోపాన్ని,






రక్తహీనతను నివారించవచ్చునని సూపర్వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1నుండి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరిగినదని కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమములో కార్యకర్తలు ఝాన్సీ, చిన్నమ్మాయి, ఎలిశమ్మ, లక్ష్మీ, ఆయాలు మరియు ఆశా కార్యకర్త ఏమిలియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఎస్ ఐ వేమనను కలసిన నరేష్ బాబు




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను బుధవారం నాడు మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో నరేష్ బాబుతో పాటు మండల తెలుగుదేశం యువ నాయకులు డి వెంకటరావు కూడా ఉన్నారు.

## పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన డాక్టర్ షరీఫ్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

గిద్దలూరు పట్టణ ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్.షరీఫ్ బుధవారం నాడు గర్భవతులకు,బాలింతలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చి,పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. ప్రతిఒక్కరు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా వాడుకోవాలని నెలనెలా హాస్పిటల్ కి వచ్చి చెకప్ చేయించుకొలన్నారు ,ప్రతిఒక్కరు ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పు చేయించుకొవ్వాలని గర్భవతులకు డాక్టర్ షరీఫ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రొటెక్షన్ సమావేశం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

గిద్దలూరు పట్టణం లోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ డివిజన్ పరిధిలోని రెంజ్ ఆఫీసర్లకు బుధవారం డిప్యూటీ డైరెక్టర్ వైవి.నరసింహారావు ఆధ్వర్యంలో ప్రొటెక్షన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గిద్దలూరు గుండ్లకమ్మ, తురిమెళ్ళ , బేస్తవారిపేట రేంజి ఆఫీసర్లు పాల్గొన్నారు అడవుల సంరక్షణ' అభయారణ్యం లో వన్యప్రాణుల సంరక్షణ వన మహోత్సవం తదితర అంశాలపై డిప్యూటీ డైరెక్టర్ నరసింహా రావు వారితో చర్చించారు.

## ఎన్టీఆర్ కాలనీ గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిషోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

గిద్దలూరు పట్టణం, నంద్యాల రోడ్డులోని ఎన్టీఆర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు ప్రకృతి ఆరాదనే వినాయక చవితి ప్రధాన ఉద్దేశ్యం అన్నారు మట్టి గణపతిని తయారు చేసి మన ప్రకృతిలో లభించే పత్రితో పూజించి గణ నాధుని తిరిగి నదుల్లో 'వాగులో గంగమ్మ ఒడిలోకి చేరుస్తామని ఫలితంగా పర్యావరణం ను కాపాడుకుంటున్నామన్నారు మన పూర్వీకులు ఒక్కో పండుగకు ఒక్కో సంప్రదాయాన్ని ఏర్పాటు చేశారన్నారు అన్ని పండుగల ఆంతర్యం ప్రకృతి ఆరాదనే నని పేర్కొన్నారు అంతకుముందు కృష్ణ కిషోర్ రెడ్డి కి మండపం నిర్వాకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం శేషవస్త్రం బహుకరించి వేదపండితుల వేదాశీస్సులు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గోన్నారు.



## అత్యుత్తమమైన తపాల సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

భారత ప్రభుత్వము గ్రామీణ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థము ఏర్పాటుచేసిన పోస్టఆఫీస్ లలోని సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు ప్రధాన తపాలా కార్యాలయంలో బుధవారం జరిగిన "డాక్ చౌపాల్"కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల సౌకర్యార్థం తపాలాశాఖ అనేక పొదుపు పథకాలు, బ్యాంకులకు దీటుగా, అనేక ఇతర పథకాల ద్వారా ఆకర్షణీయమైన వడ్డీలతో ప్రజలకు అనేక సేవలు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్ లోని పథకాలను గ్రామీణ' పట్టణ ప్రజలు వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సర్కిల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీనివాసులు, గిద్దలూరు బజార్ పోస్ట్ మాస్టర్ జి. శ్రీనివాసరావు, గిద్దలూరు, గిద్దలూరు ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఇన్చార్జి పోస్ట్ మాస్టర్ అల్లం రవి, గిద్దలూరు, రాచర్ల ముండ్లపాడు సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ ప్రాంత పోస్టల్ ఉద్యోగులు, పోస్టల్ ఏజెంట్లు ప్రజలు పాల్గొన్నారు.

## పొదిలి ఎస్ ఐ ను కలసిన దేశం నాయకులు




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను బుధవారం నాడు మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువాతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో అన్నవరం గ్రామ మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర రెడ్డి, మండల తెలుగుదేశం యువ నాయకులు కే బ్రహ్మ రెడ్డి, పులి నాగిరెడ్డి, కాకునూరి బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈ నెల 15 లోగా ఈ పంట నమోదు చేసుకోవాలి

### మండలవ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

మండలంలోని ఓబులాపురం, సంజీవరావుపేట ' కొమ్మునూరు గ్రామాల్లో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి బుధవారం నాడు తనిఖీ చేశారు. ఈ- పంట నమోదు పై మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2024 - 25 సాధారణ విస్తీర్ణము 18935 ఎకరాలకు గాను ఇప్పటివరకు 9000 ఎకరాలు సాగు చేయగా అందులో 8200 ఎకరాల మేర ఈ- పంట నమోదు చేయడం పూర్తి అయినదని. ఈ పంట నమోదుకు ఈనెల 15 ఆఖరి తేదీగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయని. గ్రామాల్లోని ఇంతవరకు ఈ- పంట నమోదు చేయించుకోనటువంటి రైతులు ప్రతి ఒక్కరూ గ్రామ వ్యవసాయ'ఉద్యాన 'పట్టు పరిశ్రమ సహాయకులను సంప్రదించి ఈ- పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పంట నష్టపరిహారము, పంటల భీమా, మద్దతు ధర, పంట రుణాలు మొదలైనవి వర్తిస్తాయని రైతులకు తెలియజేశారు. నిర్ణీత గడువులో పంట నమోదు చేసుకోనటువంటి రైతులకు పై పథకాలు ఏవి వర్తించవన్నారు. రైతు సోదరులు ఇది గమనించి పంట నమోదు చేయించుకోవాలని



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ రెడ్డి,రవి, యూనస్ రైతులు పాల్గొన్నారు.

## గిద్దలూరు రూరల్ సి ఐ ని కలసిన బీజేపీ నాయకులు




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో బుధవారం గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో రూరల్ సీఐ జె రామ కోటేశ్వర రావును మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ,అసెంబ్లీ యస్.సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, జిల్లా ఓ బి సి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం పాల్గొన్నారు.

## పొదిలిలో పోలీసు, మునిసిపల్ అధికారులను కలసిన కరిముల్లా బేగ్





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పొదిలి లోని పోలీసు, మునిసిపల్ అధికారులను బుధవారం నాడు హబీబుల్లా బ్యాక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరిముల్లా బ్యాక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ లతోపాటు పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసు లు



ను కరిముల్లా బేగ్ శాలువలు, పూలదండలతో సత్కరించి వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే తమ సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయా అధికారులకు వివరించారు అందుకు స్పందించిన పోలీసు మునిసిపల్ అధికారులు కరిముల్లా బేగ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్

### డాక్టర్ ఆకుల నాగేష్ వరద బాధితులకు 1 లక్ష విరాళం




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను రాచర్ల మండలం అనుముల పల్లె కు చెందిన నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్ ( బిజెపి జిల్లా నాయకులు) బుధవారం కలిసి లక్ష రూపాయల చెక్కు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగ్గైచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు, గిద్దలూరు నియోజకవర్గం కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ ,కో-కన్వీనర్ గుమ్మ రాముడు, రాచర్ల మండల బిజెపి నాయకులు పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబరు 85 కి వ్యతిరేకంగా ప్రభుత్వ పి. హెచ్ . వైద్యులు సమ్మె

### బోట్లగూడూరు డాక్టర్ నరేంద్రనాథ్, డాక్టర్ సిబ్బంది

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 11**

జీవో నెంబరు 85కు రద్దు చేయాలని జిల్లాలోని పి హెచ్ సి ఆరోగ్య కేంద్రాల వైద్యులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లాలోని పీహెచ్‌సీల వైద్యధికారులు మంగళవారం డాక్టర్లు నరేంద్రనాథ్ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబరు 85 ద్వారా తమ మూడేళ్ల సర్వీసుకు అర్థం లేకుండా పోయిందన్నారు. తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. గత రెండు నెలలుగా జీవో రద్దు చేయాలని అధికారులకు, ఎమ్మెల్యేలకు విన్నవించుకున్నా ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం రాలేదని తెలిపారు. కరోనా సమయంలో జీవితాలను పణంగా పెట్టి వైద్య సేవలు అందించామని, అయినా జీవో 85 ద్వారా పీజీ సీట్లులో ఇన్ సర్వీస్ కోటా తగ్గించడం అన్యాయమన్నారు. ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందన్నారు.





# విజయవంతంగా ముగిసిన ఏ.కే.యూ పీజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాలు

## కమిటీలకు దిశా నిర్దేశనం చేసిన వి.సి.ప్రొఫెసర్ మూర్తి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 11**

ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో ఉన్న పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాలల్లో నిర్వహిస్తున్న 16 పీ.జీ. కోర్సులకు సంభంధించిన బి.ఓ.ఎస్.(బోర్డ్ ఆఫ్ స్టడీస్) చైర్మన్లు, కమిటీ సభ్యులకు ఏ.కే.యూ.ప్రాంగణం లో బుధవారం నిర్వహించిన ఒక రోజు సమావేశం విజయ వంతంగా ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక ఏ.కే.యూ.సమావేశపు హాలులో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి అధికారులు ఇచ్చిన సిలబస్ ను దృష్టిలో ఉంచుకుని బి.ఓ.ఎస్. చైర్మన్లు, కమిటీ సభ్యులు విధి విధానాలను నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా బ్లూ ప్రింట్ ను అనుసరించి ప్రశ్న పత్రముల తయారీ చేయడం పరిపాటిగా వస్తుందని చెప్పారు. ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తన ప్రసంగంలో పి.జి.కోర్సులకు సంబంధించి రెండో సంవత్సరం విద్యార్థులకు విద్యా బోధన, బ్లూ ప్రింట్,ప్రశ్నా పత్రాల తయారీ వంటి విషయాలను ఖరారు చేసేందుకు నిర్వహించిన ఒకరోజు సమావేశం విజయ వంతంగా ముగియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఈ సమావేశానికి హాజరైన బి.ఓ.ఎస్ చైర్మన్లు,కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. బుధవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో స్టాటిస్టిక్స్, మ్యాథమాటిక్స్, కెమిస్ట్రీ, ఆయిల్ అండ్ ఫాట్స్,ఫార్మసీ,లా,హిస్టరీ,ఎకనామిక్స్,ఫిజికల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ సైన్స్, ఎడ్యుకేషన్, సోషల్ వర్క్,కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్,బాటని అండ్ మైక్రో బయాలజీ, జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ , ఫిజిక్స్ తదితర విభాగాలకు సంబంధించిన బి.ఓ.ఎస్. సమావేశం ఆహ్లాద కరమైన వాతావరణంలో నిర్వహించి నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అకడమిక్ విభాగం డీన్ డాక్టర్ కే.గంగాధర్ విలేఖరులకు తెలిపారు. మొత్తం 16 బోధనా విభాగాలు ఉండగా, అన్నింటికీ సమావేశం జరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఓ.ఎస్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, ఏ.కే.యూ కు చెందిన బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి సహకరించండి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11:**

కందుకూరు నియోజకవర్గంలోని పలుచోట్ల ఆలయాల నిర్మాణాలకు సహకారం అందించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజయవాడలో మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉలవపాడు మండలం చాకిచర్ల, వలేటివారిపాలెం మండలం శామీరపాలెం(కూనిపాలెం) గ్రామాల్లో రామాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిర్మాణానికి తమవంతుగా కొంత మొత్తాన్ని భరించేందుకు గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన మొత్తం టిటిడి నుంచి మంజూరు చేయించాలని నాగేశ్వరరావు కోరారు. అలాగే వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో, ఎమ్మెల్యే నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపూర్ణ ఆరోగ్యం పోషకాహారంతోనే సాధ్యం





**కందుకూరు పెన్ పవర్,సెప్టెంబర్ 11**

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అంగన్వాడి కార్యకర్తలు అన్నారు. పట్టణంలోని శివాలయం వీధిలోని అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు వివిధ రకాల ఆహారాన్ని వివేకంతో ఎంచుకొని వినియోగించుకోవాలని అన్నారు. పాలు ఇచ్చేటప్పుడు తల్లులు అదనపు ఆహారంతో పాటు పలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పౌష్టికాహారాలైన ఆకుకూరలు కూరగాయలు, వండ్లు సమృద్ధిగా తీసుకుంటే బిడ్డకు పాలు సక్రమంగా ఇవ్వగలుగుతారని అన్నారు. పౌష్టికాహారం అయిన ఏడు రకాలైన మాంసకృతులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు, పీచు పదార్థాలు విటమిన్లు, ఖనిజలవనాలు తో పాటు నీరు తగినంత తీసుకోవాలని అన్నారు. పౌష్టికాహారం విషయంలో అంగన్వాడి కేంద్రాలు ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఇచ్చే సూచనలను గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు చెంచురత్నం, స్వాతి, సునీత, ఈశ్వరమ్మ, అంజలి, కొండమ్మ, జరీనా, మజహర్ సుల్తానా, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**- కోలుకుంటున్న వరద బాధితులు**

**- ప్రభుత్వం తరపున అన్నీ తానై అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**- బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా**

**- 100 శాతం ఎన్యుమరేషన్ పూర్తికి అడుగులు**





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు సెప్టెంబర్ 11:**

వరద భీభత్సానికి గురై ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న విజయవాడ వరద బాధిత కుటుంబాలకు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాసటగా నిలిచారు. మూడో రోజు 54వ డివిజన్‌లో మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలపై తెలుసుకున్నారు. ప్రతి ఒక్క బాధితుడిని ఆదుకునేందుకు ఇంటింటికి వెళ్లి వారితో మాట్లాడారు. సంబంధిత అధికారులతో ఫ్లడ్ ఎన్యుమరేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. నిరుపేదలు నివశించే ప్రాంతాలకు వెళ్లారు. ముంపునకు గురైన ప్రాంతాలను, నష్టపోయిన దుకాణాలను ఇన్యుమరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే 4 సచివాలయాల పరిధిలో అడ్మిన్లతో కలిసి ఆయా వివరాలను తెలుసుకున్నారు. 100 శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. పర్యటనలో అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు ధ్వంసంపై రాజకీయ కక్ష లేదని ప్రమాణం చేసే దమ్ముందా..?

**ఎస్సీ కాలనీలో ఏ పార్టీ అభివృద్ధి చేసిందో చర్చకు రావాలని బహిరంగ సవాల్**

**వైసిపి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కాలనీవాసులు ఓట్లేశారు**

**వైసీపీకి ఓట్లు వేశారని కాలనీపై టిడిపి నాయకుల కుట్ర**

**చెరువు గ్రామానికి సంబంధించిన కాదా...?**

**గతంలో కల్వర్టు వేసినప్పుడు చెరువు గుర్తుకు రాలేదా..?**

**టిడిపి అసత్య ఆరోపణలు మానుకోవాలి**

**వైసిపి జిల్లా సెక్రటరీ చీమల రాజా ధ్వజం**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

కల్వర్ట ఎస్సీ కాలనీ వద్ద కల్వర్టు ధ్వంసం పై రాజకీయ కక్ష లేదని దైవసాక్షిగా ప్రమాణం చేసే దమ్ము ధైర్యం ఉందా అని వైసిపి జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా అన్నారు. ఓగూరు ఎస్సీ (మాదిగ) కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు, కొందరు కాలనీవాసులతో కలిసి పత్రికా ప్రకటన విడుదల చేసే మాదిగలకు న్యాయం చేయాలని అక్కడ తెలుగుదేశం నాయకులు ధ్వంసం చేసిన కల్వర్టుకు రాజకీయ కక్ష లేదని వైసీపీ నాయకులు పనికిమాలిన ప్రసారాలు చేస్తున్నారని ఎస్సీల మధ్య వైసీపీ నాయకులు చిచ్చు పెడుతున్నారని ముఖ్యముగా నేను ఎస్సీ లందరూ ఐక్యంగా ఉంటే నాకు కన్ను కొట్టి కాలనీవాసుల మధ్య గొడవలు పెట్టేందుకు కుట్ర పన్నారని నాపై తప్పుడు ఆరోపణలను చీమల వెంకటరాజా ఖండిస్తూ తీవ్రంగా స్పందించారు. ఈనెల 9న ఎస్సీ కాలనీ లో కల్వర్టు ధ్వంసం చేశారని సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన వ్యక్తులు మీ ఎస్సీ (మాదిగ) లు అవునా కాదా? అని ప్రశ్నించారు.ఓగూరు చెరువు సొంతంగా తెలుగుదేశం వారు తవ్వించుకున్నారా చెరువుతో ఓగూరు గ్రామ ప్రజలకు, రైతులకు సంబంధం లేదా ? చెప్పాలని డిమాండ్ చేశారు.గత 30 సంవత్సరాల క్రితం చెరువు కాలువ పై నిర్మించిన కల్వర్టు తప్పులేనప్పుడు కాలనీ అవసరాలకోసం ఇప్పుడు అదే కాలువ మీద నిర్మించిన కల్వర్టు ఎలా అక్రమమైనది అని ప్రశ్నించారు. కల్వర్టును ధ్వంసం చేసినప్పుడు నిలబడి జెసిబి తో పగలగొట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించకుండా అమాయకులైన ఆది ఆంధ్ర కాలని వారి చేత సబ్ కలెక్టరు అర్జీ ఇచ్చి రాజకీయ కక్ష లేదని వారి చేత చెప్పించడము ఎంత వరకు సమంజసం అన్నారు. తప్పుడు ఆరోపణలు చేసే మీరు ఎస్సీ కాలనీకి చేసిన అభివృద్ధి ఏంటి గత ప్రభుత్వములో నేను చేసిన అభివృద్ధి ఏంటి నిరూపణకు మీరు సిద్ధమా అని సవాలు విసిరారు.2019 ముందు ఎస్సీ కాలనీ కి స్మశానం సౌకర్యం లేకపోతే నేను నా సొంత డబ్బులతో లెవెలింగ్ చేయించి స్మశానానికి రోడ్డు వేయించింది వాస్తవమా కదా అని రాజా ప్రశ్నించారు.వివాహ కార్యక్రమాలకు పెళ్లికూతురు విడిది దిగుటకు నా సొంత డబ్బులతో షెడ్డు నిర్మించి ఇచ్చినది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు.ఎస్సీ కాలనీ లో ఇళ్లలో నుంచి మురుగునీరు బయటకు పోవుటకు తగు సౌకర్యం లేకపోతే సుమారు 16 లక్షలు వ్యయంతో గత శాసనసభ్యులు మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ డ్రైన్లు నిర్మించినది వాస్తవమా కాదా అని అన్నారు. గడపగడప ప్రోగ్రాంలో శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మీ కాలనీలోకి పర్యటనకు వచ్చినప్పుడు మీ కాలనీవాసులు అడిగిన వెంటనే మీరు గతంలో నిర్మించామని చెప్పుచున్న కల్వర్టు మీదగా సిమెంట్ రోడ్డు శాంక్షన్ చేయించి వేయించినది నిజమా అబద్ధమా చెప్పాలన్నారు. కాలనీ లో గతములో తీవ్ర కరెంటు సమస్యలు ఉంటే గత ఎమ్మెల్యే సహకారంతో మీ కాలనీ మొత్తము విద్యుత్తు తీగలు వేయించినది నిజమా అబద్ధమా అని ప్రశ్నించారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వంసం చేసిన కల్వర్టు కావాలని గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కు కాలనీ ప్రజలు ఆర్జీ ఇచీనది వాస్తవమా కాదా చెప్పాలన్నారు. మాజీ శాసనసభ్యులు మహీధర్ రెడ్డి సిఫారసు మేరకు పంచాయతి సెక్రటరీ, ఎంపీడీవో, ఇరిగేషన్ ఏఈ అనుమతులు తో కల్వర్టు నిర్మించినది వాస్తవమా కాదా ముందు తెలుసుకోమన్నారు. గత ప్రభుత్వ సమయంలో మీ కాలనీలో డప్పు కళాకారులు, చర్మ కళాకారులు, సామిజిక పెన్షన్లు సుమారు 30 మందికి నా చొరవతో మంజూరు చేయించినది నిజమా అబద్ధమా చెప్పాలన్నారు. మంచి నీటి సమస్య ఎదుర్కొంటున్న ఆది అంధ్ర కాలని కి చెరువులో బోరు బిగించి దాహార్తిని తీర్చినది వైసిపి ప్రభుత్వము అవునా కాదా సమాధానం చెప్పాలని రాజా ప్రశ్నించారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఉన్నాము కాబట్టి కాలనీలోని చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై గత ఎలక్షన్ లో వైఎస్సార్సీపీకి ఓట్లు వేశారని కక్ష కట్టి కల్వర్టును ధ్వంసం చేశారని, నిజమా కాదా దీనిలో రాజకీయ కక్ష లేదని దైవసాక్షిగా ప్రమాణం చేసి చెప్పగల దమ్ము ధైర్యం టిడిపి నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. వాస్తవంగా కోర్టు వివాదం కల్పించింది మీ టిడిపి నాయకులు గత ప్రభుత్వం లో మేము నిర్మించిన ఆర్.బి.కె, సచివాలయం మీద మాత్రమే కోర్టుకు వెళ్లి ఉన్నారు తప్ప ఆది ఆంధ్ర కాలనీ కల్వర్టు నిర్మించుటలో ఎలాంటి కోర్టు ఆదేశాలు లేవు అని అన్నారు. మీరు ఏ రోజు కూడా పేద ప్రజలకు తగినటువంటి మేలు చేయలేదు. వైసీపీ ప్రభుత్వ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఆది ఆంధ్ర కాలనీలో చేసి ఉన్నాము కాబట్టి కాలనీలోని ప్రజలు మా వెంట నిలిచారని అన్నారు. దీన్ని మీరు జీర్ణించుకోలేక కుట్రతో ఈర్ష్యతో వైసీపీకి అనుకూలంగా ఉన్న బజారులకు ఎదురుగా నిర్మించిన కల్వర్టును ఉద్దేశ్య పూర్వకంగా పార్టీ నాయకులు అధికారులకి ఎటు వంటి సమాచారం ఇవ్వకుండా ధ్వంసం చేసింది వాస్తవము అని అన్నారు. పదేపదే తెలుగుదేశం నాయకులు చెరువు ఆక్రమణకు గురి అవుతుందని తప్పుడు ప్రచారం చేస్తూ ఉన్నారు. అసలు గత 30 సంవత్సరాల నుండి మూడుసార్లు అయినా మన ఊరి చెరువు వర్షపు నీటితో నిండిన సందర్భం ఉందా అన్నారు. చెరువు కింద ఉన్న ఆయకట్టు 110 ఎకరాలలో 90 ఎకరాల వరకు రైతులు జామాయిల్ చెట్లు వేసి ఉన్నది నిజము. మిగతా 20 ఎకరాలలో 15 ఎకరాల వరకు కూరగాయల పంటలు పండించుకుంటూ రైతులు సొంతంగా బోర్లు వేయించుకుని నీటిని వినియోగించుకుంటున్నది నిజము అన్నారు. కేవలం చెరువు ఆయకట్టులో కనీసం 5 ఎకరాలైన వరి పంట పండిస్తున్నారా. దీనిని నిర్ధారించుటకు మీ తెలుగుదేశం పార్టీ నాయకులు,పత్రిక ప్రతినిధుల సమక్షంలో నేను పైన తెలియపరిచిన అన్ని విషయాలు వాస్తవమా కాదా అనేది నేను నిరూపించుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఈ బహిరంగ పరిశీలనకు మీరు సిద్ధమా.... నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. వాస్తవాల అన్నింటినీ దాచిపెట్టి కేవలము వైయస్సార్సీపీ పార్టీ ప్రభుత్వములో ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినాము కాబట్టే గతంలో టిడిపికి అనుకూలంగా ఉండే ఎస్సీ మాదిగ పల్లె వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేశారని కక్షతో పగబట్టి వారికి రాకపోకలకు నిర్మించిన కల్వర్టును ధ్వంసం చేసి వారిపై పగ తీర్చుకున్నది నిజమా కాదా చెప్పాలన్నారు. వీటి అన్నింటిని కప్పిపుచ్చి అమాయకులైన ఎస్సీ కాలనీ కొద్దిమంది ప్రజలతో సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయించి పత్రిక ప్రకటన విడుదల చేయించడం తెలుగుదేశం పార్టీ నాయకులు అసమర్థత కాదా నిజంగా పగలగొట్టిన వ్యక్తులు మేము పగలగొట్టాము మీకు చేత అయింది చేసుకోండి అని బహిరంగంగా మాట్లాడిన వ్యక్తులు ఇప్పుడు మాకు సంబంధం లేదు అది చెరువులో ఉందని అబద్దాలు మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. ఎస్సీ కాలనీలో ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఎలాంటి గొడవలు జరగలేదని నేనే కాలనీలో గొడవలు పెట్టుటకు కుట్రలు పన్నుతున్నానని అసత్యాలు ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎలక్షన్ అయిన తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సుమారు 40 రోజులు కందుకూరు రూరల్ పోలీసు వారు పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినది నిజమా కాదా అని అన్నారు. కేవలము గత ఎలక్షన్లలో తెలుగుదేశం నాయకులు అనుకున్న స్థాయిలో టిడిపికి మెజారిటీ ఓట్లు రాలేదని పగబట్టి ఎస్సీలపైన ఇతర బీసీలపైన అనేక అనగదొక్కు విద్వేష రాజకీయాలను నడుపుతూ ఎస్సీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నది నిజం కాదా అని అన్నారు. ఇవన్నీ వాస్తవాలు అయితే వీటిని కప్పిపుచ్చుటకు నాపై తెలుగుదేశం నాయకులు ఎస్సీ కాలనీ వాసులను ముందు పెట్టి వాస్తవాలు వాళ్ళకి చెప్పకుండా తప్పుడు ప్రచారం చేయుటను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని చీమల వెంకటరాజా అన్నారు.

# 32 బృందాలతో విధ్యుత్ అధికారుల దాడులు

## చౌర్యానికి పాల్పడుతున్న 107 సర్వీసులు గుర్తింపు -4.70 లక్షల అపరాధ రుసుము విధింపు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

మండలం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో విధ్యుత్ అధికారులు 32 బృందాలుగా ఏర్పడి బుధవారం ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ దాడులలో చౌర్యానికి పాల్పడుతున్న 107 సర్వీసులను గుర్తించి, వారికి 4,70,300 రూపాయల అపరాధ రుసుము విధించడం జరిగినదని స్థానిక ఏఈ పీ.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సంధర్భంగా ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఈఈలు కట్టా వెంకటేశ్వర్లు, అత్త%ళి%టి వీరయ్య పర్యవేక్షణలో గుడ్లూరు మండలంలోని తెట్టు,చేవూరు, చిన్నలాటిరిఫి, పూరేటిపల్లి, గుండ్లపాలెం, పరకొండపాడు, అమ్మవారిపాలెం, అడవిరాజుపాలెం, దారకానిపాడు, తదితర గ్రామాలలో 66 మంది విద్యుత్ సిబ్బంది 32 బృందాలుగా విడిపోయి 2405 సర్వీసులను తనిఖీ చేయడం జరిగినదని అన్నారు. ఈ తనిఖీలలో 107 సర్వీసులకు చెందిన విద్యుత్ వినియోగదారులు చౌర్యానికి పాల్పడినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది గుర్తించారన్నారు. విజిలెన్స్ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమ విద్యుత్ వాడకం నేరమని, అక్రమ విద్యుత్ వాడితే భారీ అపరాధ రుసుముతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రూరల్ డీఈఈ ఆర్.విజయబాబు, ఏడీఇలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్ లు, లైన్ మ్యాన్ లు తదితర విద్యుత్ సిబ్బంది పాల్గోన్నారు.





## పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులు బుధవారం నాడు పలువురు దేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులును సాలువతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులు కలసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, కల్లూరి రవికుమార్ రెడ్డి, జి నరసింహారావు, ఎన్ దిబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్య మరాఠీ సంఘం గణేష్ నిమజ్జన కార్యక్రమం పాల్గొన్న మాజీ వార్డ్ మెంబర్ కాలే సుబ్బారావు



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 11**

పట్టణంలోని సి, ఎస్, పురం రోడ్లో ఐదవ రోజు సందర్భంగా నిమజ్జనానికి ముస్తాబైన గణపతి అంగరంగ వైభవంగా వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ కాలే సుబ్బారావు మాట్లాడుతూ ఐదవ రోజు సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న గణపతికి చాలా ఆనందదాయకమని అంతేకాకుండా సిఐ భీమా నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలే వెంకటేశ్వర్లు, సుబ్బారావు, బుజ్జి , ఆర్య మరాఠీ సంఘం తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో జింకులోప నివారణ పై చర్యలు

### వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్



**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 11**

వరి పంటలో జింకులోప నివారణ పై చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. అర్ధవీడు మండలం బోగోలు ప్రాంతంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ బుధవారం పర్యటించారు. వరి పంటలో ప్రధానంగా కల్పించే సూక్ష్మ పోషక లోపాలలో జింక్ ప్రధానమైనదిగా తెలియజేశారు .దీని లక్షణాలు జింకు లోపం ఎక్కువగా సేంద్రీయ ఎరువులు వాడని పొలాలలో ఎక్కువగా కనిపిస్తుంది సౌడు భూములలో దీని లక్షణాలు గమనించవచ్చు. పంట మార్పిడి అవలంబించక చేసే పొలాలలో ఒకే పంటను వేయటం మరియు విచక్షణ రహితంగా ఎరువులు వాడటం జింకు లోపం కనిపిస్తుంది అన్నారు .వీటికి పలు మందులు వాడకం అవసరమని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివగంగ ప్రసాద్ భారతి మరియు రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ కమ్యూనిస్టు ఓలేటి రంగనాయకులు మృతి



**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓలేటి రంగనాయకులు (93) వృద్ధాప్యంతో మృతి చెందారని వారి మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి,పేద ప్రజలకు తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కే వీరారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పొన్నలూరు మండలంలో నిర్వహించిన అనేక భూ పోరాటాల్లో, పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం జరిగిన పోరాటాలలో కుర్ర సవడారెడ్డి, రావుల వెంకయ్య, గురవయ్యలతోపాటు రంగనాయకులు పాల్గొన్నారు. రైతాంగ పోరాటాలలో ముందు భాగాన ఉన్నారని అన్నారు. సంగమేశ్వరం ప్రాజెక్టు సాధన కోసం జరిగిన పోరాటాలలో పాల్గొని దాని పూర్తి కోసం పరితపించారని వీరారెడ్డి అన్నారు. రంగనాయకులు మృతికి సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులకి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ నర్సింగరావు, మూలే శేషారెడ్డి, లాజరు, సత్యం మొదలగు వారు పాల్గొన్నారు.

### వేలం పాటలో రు 70,116.లు పలికిన

## సత్యనారాయణ టాకీస్ వినాయక స్వామి లడ్డు

### స్వామి వారి దబ్బుల దండను రూ 40,000 లకు దక్కించుకున్న భక్తుడు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు11**

గిద్దలూరు పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా సత్యనారాయణ నగర్, పాముల పల్లె రోడ్ వినాయక స్వామి ఐదు రోజుల వేడుకలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ వేలంపాట నిర్వహించగా వేలం పాటలో గిద్దలూరు పట్టణం కు చెందిన పలుకూరి ఆదినారాయణ రు 70,116 లకు శ్రీకృష్ణ అనే భక్తుడు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు. సత్యనారాయణ టాకీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు గిద్దలూరు మండలంలోని అంబవరం గ్రామంలో రికార్డు స్థాయిలో 83 '500రు . బొద్రాయి యూత్ వినాయక స్వామి లడ్డు గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలోని బొద్రాయి యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించగా వేలం పాటలో ఇసిరెడ్డి బాల వెంకట్ రెడ్డి 83500 రూపాయలకు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.

## విఘ్నేశ్వరుడికి గ్రామ సర్పంచి చీరాల వెంకటలక్ష్మి ప్రత్యేక పూజలు



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 11**

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెంలో విఘ్నేశ్వరుడికి గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి , టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని మండపం వద్ద స్వామివారికి అభిషేకములు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 11**

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్లవాణిపాలెం మండలం మంతెనవారిపాలెం కు చెందిన మంతెన లక్ష్మీప్రసన్న హైదరాబాదులోని సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రురాలుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాధ్యతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



## నేడే డయల్ యువర్ ఆర్టీసీడియం

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 11**



గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ,కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 99 59225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని,వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు .కావున తమ డిపో పరిధిలోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

## అత్యాచార మైనర్ బాలికకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీడీపీఓ అరుణ



**ఉలవపాడు, పెన్ పవర్, సెప్టెంబర్ 11:**

ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామం, ఎస్టీ కాలనీలో తొమ్మిది ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటన గురించి కందుకూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఉలవపాడు సీడీపీఓ టీ.అరుణ తన సిబ్బందితో కలసివెళ్లి బుధవారం బాధిత బాలికకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ మన్నేటికోట గ్రామం, ఎస్టీ కాలనీలో నివాసం ఉండే మైనర్ బాలికపై సమీప బంధువు అత్యాచార ఘటనకు ఒడిగట్టాడు. ఈ ఘటనపై సబ్ కలెక్టర్ బాధిత బాలిక కుటుంబాన్ని సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని, కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో సీడీపీఓ మన్నేటికోట ఎస్టీ కాలనీకి చేరుకొని బాధిత మైనర్ బాలికతో, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన పూర్తి విషయాలు తెలుసుకొని, వారికి చనిపోయినకౌన్సెలింగ్ నిర్వహించి, బాలికను హాస్టల్ లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సంఘటన గురించి పూర్తి సమాచారం సంబంధిత పై అధికారులకు వెంటనే పంపించడం జరుగుతుందని, బాధిత మైనర్ బాలికకు ప్రభుత్వం నుండి అందవలసిన ఆర్థిక సాయాన్ని త్వరలోనే అందించడం జరుగుతుందని సీడీపీఓ అరుణ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సీడీపీఓతో పాటు అంగన్వాడీ సూపర్వైజర్లు, సఖీ టీమ్ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో రికార్డు స్థాయిలో రు.71000 రు.లకు పలికిన జువిళ్ళ బావి వినాయక స్వామి లడ్డు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 11**

గిద్దలూరు పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శర్మ వీధి జువ్విళ్ళ బావి వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించగా వేలం పాటలో గిద్దలూరు పట్టణంలోనే రికార్డు స్థాయిలో పలికింది పట్టణానికి చెందిన పలుకూరి ఆదినారాయణ వేలం పాటలో పాల్గొని పోటీ పడి పాటపాడి రు 71000 లకు గణపతి లడ్డును దక్కించుకుని కైవసం చేసుకున్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకలు

### గణేష్ ఉత్సవలలో భాగంగా ఆకుపాటి ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం.

### విఘ్నేశ్వర మండపానికి 50,116 విరాళ దాత గాడి మహేంద్ర

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 11**

పామూరు పట్టణంలోని అంకాలమ్మవీది ఆకుపాటి రమణయ్య నివాసం వద్ద ఉన్న గణేష్ మండపం దగ్గర మంగళవారం ఐదవ రోజు సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు అందుకుంటున్న గణేష్ ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నందుకు , సిఐ భీమా నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



### అర్ధాంతరంగా నిలిచిపోయిన పక్కా గృహాల నిర్మాణాలను

# డిసెంబర్ లోగా పూర్తి చేసుకోవాలి

నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహాలకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం.

నిర్మాణాలు కొనసాగించుకునే లబ్ధిదారులకు ఇనుము, సిమెంటు, ఇసుక సరఫరా చేస్తాం.

గిద్దలూరు హౌసింగ్ డి ఈ ఖదీర్ భాష ,కొమరోలు ఏఈ కృష్ణారెడ్డి.



కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 11

2019- 24 మధ్యకాలంలో మంజూరై అర్ధాంతరంగా నిలిచిపోయిన పక్కా గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గిద్దలూరు హౌసింగ్ డిఈ ఖదీర్ భాష, కొమరోలు కృష్ణారెడ్డి లబ్ధిదారులను కోరారు.



2019 -24 మధ్యకాలంలో లే అవుట్ లలో, సొంత స్థలాలలో మొత్తం 942 గృహాలు మంజూరయ్యాయని వారు తెలిపారు. వాటిల్లో 522 గృహాల నిర్మాణాలు పూర్తికాగా, ఆర్ సి లెవెల్లో 9 ,ఆర్ యల్ లెవెల్ లో38, బిఎల్ లెవెల్ లో 222 గృహాలు నిలిచిపోయాయన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన గృహాలను ఈ ఏడాది డిసెంబర్ లోగా పూర్తి చేసుకోవాలని, అలాంటి లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని వారు చెప్పారు. అంతేకాక లబ్ధిదారులకు ఇనుము, ఇసుక, సిమెంటు సరఫరా చేస్తామని అన్నారు .ఇనుము ,సిమెంటు కొమరోలు లోని పాత సినిమా హాల్లో నిల్వ ఉంచామని ,ఇసుక మాత్రం పందిళ్ళ పల్లె చెక్పోస్ట్ వద్ద గల డంపింగ్ నుంచి పొందవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన పక్కా గృహాల నిర్మాణాలను కొనసాగించుకోదలచిన లబ్ధిదారులు తమను సంప్రదించి తగు సలహాలు సూచనలు పొందాలని వారు తెలిపారు. 2014- 19 మధ్య కాలంలో మంజూరై పూర్తి చేసుకున్న పక్కాగృహాలకు సర్వే చేయవలసి ఉన్నదని, ప్రభుత్వం నుంచి విధి విధానాలు అందిన వెంటనే సర్వే చేసి లబ్ధిదారులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

## ఆంజనేయస్వామి గుడికి నల్లావుల వెంకట రమణయ్య రూ:5,116/- విరాళం



గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 11

మండలంలోని చెమిడిదపాడు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం గుడ్లూరుకు చెందిన నల్లావుల వెంకట రమణయ్య కుటుంబ సభ్యులు 5,116/- రూపాయలు విరాళం బుధవారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావుకు మొత్తం నగదును అందించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అందిస్తున్నారని వారికి ఆ సీతా రామ లక్ష్మణ భరత శతృఘ్న సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన ద్వారం కు హనుమాన్ భక్తుడు రామబంటు స్వామి నలభై వేల రూపాయలతో ఏర్పాటు చేశారని ట్రస్ట్ అధ్యక్షులు హనుమంతరావు తెలియజేశారు.

## బస్సులో సర్టిఫికెట్లు పోయాయి

పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 11



ఎర్రగొండపాలెం నుండి పుల్లల చెరువు వస్తుండగా మార్గమధ్యంలో ఒక యువకుడు పదవతరగతి సర్టిఫికెట్లను పోగొట్టు కున్నాడు. మండలంలోని ఆర్. ఉమ్మడివారం గ్రామానికి చెందిన కుక్కమూడి తియో ఫిలాస్ బుధవారం ఎర్రగొండపాలెం నుండి పుల్లల చెరువుకు బసులో ప్రయాణం చేస్తూ మార్గమధ్యంలోని చాపలమడుగులో నీటికోసం దిగాడు.మళ్ళీ బస్సులోకి వచ్చి చూసేసరికి సర్టిఫికెట్లు ఉన్న కవరు కనిపించలేదని తియో ఫిలాస్ తెలిపాడు.అందులో పదవతరగతి సర్టిఫికెట్లు ఉన్నాయని,ఎవరికైనా దొరికితే తనకు తెలియజేయాలని యువకుడు కోరాడు.

## విజయవాడలోని పలు లోతట్టు ప్రాంతాలలో కొనసాగుతున్న కావలి రెడ్ క్రాస్ వైద్యసేవలు

అభినందించిన రాష్ట్రమంత్రివర్యులు నాదెండ్ల మనోహర్






కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 11

విజయవాడ వరదబాధితులకు పలు ప్రాంతాలలో కావలి రెడ్ క్రాస్ మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు వైద్యసేవలు అందిస్తున్నారు. రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ సూచించిన లోతట్టు ప్రాంతాలైన సితార నగర్, కండ్రిక, సింగ్ నగర్ లలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో ఉచితంగా మందులు పంపిణి, ప్రాథమిక చికిత్స చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్‌లు వైద్యశిబిరాలను సందర్శించి కావలి నుండి లక్ష రూపాయల విలువైన మందులు తీసుకువచ్చి ఉచితంగా పంపిణి చేస్తున్నందుకు అభినందించారు. అదే సమయంలో అక్కడ ఉన్న మచిలీపట్నంకు చెందిన రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు రమేష్ బాబు కావలి బృందసభ్యులను పరిచయం చేస్తూ, ఈ బృందం గతంలో కేరళ, చెన్నై వరదలు, హుదూద్, తిత్లీ తుఫాన్ లలో కూడా సేవలందించారని తెలుపగా, ప్రకృతి వైపరీత్యాలకు సత్వరమే స్పందిస్తున్న కావలి రెడ్ క్రాస్ శాఖను, వారిని ప్రోత్సహిస్తున్న కావలి ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. కావలి మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు బీదా లక్ష్మీనంద, నచికేత్, ఫయాజ్, మధు, వెంకటేశ్వర్లులను అయన ప్రత్యేకంగా అభినందించారు.

## విఘ్నాలను తొలగించే వాడు విఘ్నేశ్వరుడు అని బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి



పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 11:

కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి పంచామృత స్నపన,సహస్రనామ పూజ ,నీరాజనం ,మంత్రపుష్పము పూజలను నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు నిర్వహించారు మధ్య గ్రామంలోని యువకులు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరిపించారు.

## గో సంరక్షణను ప్రతి ఒక్క హిందువు బాధ్యతగా భావించాలి

ఆధ్యాత్మిక గురువులు, దైవ జ్ఞాన సాధకులు

అరుణ కృష్ణ రాజర్షి (ఎ.కె.రాజర్షి)



చీరాల, సెప్టెంబర్ 11,పెన్ పవర్

ప్రతి ఒక్క హిందువు గోవులను సంరక్షించటం, తన బాధ్యతగా భావించాలని, ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు, దైవ జ్ఞాన సాధకులు అరుణ కృష్ణ రాజర్షి (ఎ.కె.రాజర్షి) పిలుపునిచ్చారు. కొన్ని సంవత్స రాల నుండి, కొన్ని లక్షల గోవు లు, కబేళాకు తరలిస్తున్నారనే అంశం, బాధాకరంగా ఉందని, ఆవేదనను వ్యక్తం చేశారు. హిందూధర్మశాస్త్రాలనుసారం, ధర్మో రక్షతి రక్షితః, అహింసో పర ధర్మః, అని, చతుర్వేదాలు ఘోషిస్తున్నా, ఏ ప్రాణిని హింసించరాదని, ముఖ్యంగా గోవ ధ చేయరాదని,కేంద్ర ప్రభుత్వం చట్టంచేసినా,ఆచరణలో అమ లు కాకుండా, నేటికీ కబేళాకు గోవులను తరలించటం దారు ణమన్నారు. ఏ ఒక్క గోమాత కు ప్రాణం నష్టం జరగకుండా, కేంద్రప్రభుత్వం స్థిర రక్షక చట్టం అమలు చేసేంత వరకు, రాష్ట్ర ప్రభుత్వం, హిందూ ధర్మాన్ని ఆ చరించు ప్రజలు, దేశవ్యాప్తంగా అవిశ్రాంతంగా తీవ్ర ఉద్యమా న్ని చేపట్టాల్సిందిగా కోరారు.

## వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగు తమ్ముళ్ల విరాళాలు

మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో

మంత్రి నారా లోకేశ్‌ని కలిసి చెక్కులు అందజేసిన నాయకులు



పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11

విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున రూ.81,000, పసల వెంకట్రావు రూ. 50,000, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ.50,000 చెక్కులను అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండవ ప్రసాద్ మురళి గుమ్మల్ల వెంకట్రావు కంటు గోపి నెలపాటి బ్రహ్మయ్య నరసింహారవు కోటేశ్వరరావు మహేంద్ర సురేష్ రాత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా పోటీలకు చీరాల విద్యార్థినులు ఎంపికవడం ఆనందంగా ఉంది

టెన్నికా యిట్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడి వలస దేవరాజు



చీరాల, సెప్టెంబర్ 11,పెన్ పవర్

అంతర్ జిల్లా టెన్నికా యిట్ పోటీలకు, చీరాల విద్యా ర్థినులు ఎంపికవడం ఆనందం గా ఉందని,టెన్నికాయిట్ అసో సియేషన్ బాపట్ల జిల్లా అధ్య క్షులు డాక్టర్ తాడివలస దేవ రాజు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 14 వ తేది నుండి జరుగనున్న అం తర్ జిల్లా సబ్ జూనియర్స్ టె న్నికాయిట్ పోటీలకు, చీరాల పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూ ల్ నందు, జరిగిన పోటీలల్లో, నలుగురు విద్యార్థినులు ఎంపి క అయినట్లు, బాపట్ల జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడివలస దేవరాజు, జిల్లా కార్యదర్శి అన పర్తి అలేఖ్య తెలియజేసారు. టెన్నికాయిట్ క్రీడాకారిణులు కె. సూక్షిణి, ఎన్. అలేఖ్య, వెంకటసాత్విక,స్పందన, అక్షర బాపట్ల జిల్లా తరుపున ఎంపి కయ్యారన్నారు. జిల్లా పోటీల కు ఎంపికైన క్రీడాకారిణులను, వారికి శిక్షణ నిచ్చి, ప్రోత్సహిం చిన ఉపాధ్యాయులను, డాక్టర్ తాడివలస దేవరాజు, అలేఖ్య లు అభినందించారు. కార్యక్ర మంలో పెరీరా స్కూల్ ప్రిన్సిపా ల్ సుప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఎటువంటి సమస్య నైనా పరిష్కరించెందుకు కృషి చేస్తాను

పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11

మండలంలో ఇప్పగుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్తు ఉపకరణం ఒక్కటే ఉండటం వలన విద్యుత్ సరఫరా సరిపోవడం లేదు, ఇంట్లో కరెంటు ఉన్న ఫ్యాన్లు టీవీలు ఫ్రిజ్లు పనిచేయవు, గత ఐదు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ గ్రామస్తులు తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోయాయి తప్ప ప్రయోజనం లేదు. జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ వెంటనే స్పందించి బుధవారం నాడు ఇప్పగుంట గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది, వెంటనే పొన్నలూరు విద్యుత్ అధికారి రమేష్ బాబు దృష్టికి ఈ సమస్యను తెలియజేయడం జరిగింది, 15 రోజుల్లో మరో ఉపకారణం కూడా ఏర్పాటుచేసి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాము అని రమేష్ బాబు తెలియజేయడం జరిగింది. అధికారులు తమ విధులను బాధ్యతగా సక్రమంగా నిర్వహించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉమ్మడి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడి గారికి మరియు పవన్ కళ్యాణ్ గారికి మంచి పేరు తీసుకుని రావాలని కోరుకుంటున్నాము అంటూ కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.



# జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలైన హెడ్మాస్టర్ గురుస్వామికి, తెలుగు స్కూల్ అసిస్టెంట్ సుజాతకు ఘనంగా ఆత్మీయ సన్మానం

కొమరోలు మండలం అల్లినగరంలోని మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం.

ముఖ్య అతిథులుగా హాజరైన మండల స్థాయి అధికారులు ,ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు తదితరులు.

పాఠశాల వార్షికోత్సవాన్ని తలపించిన సన్మాన కార్యక్రమాలు- హెడ్మాస్టర్ గురు స్వామి, తెలుగు స్కూల్ అసిస్టెంట్ సుజాత సేవలను ప్రశంసించిన ముఖ్య అతిథులు.

ఆకట్టుకొని అలరించిన చిన్నారుల అభినయ నృత్యాలు కోలాటాలు.

ఉత్తమ అవార్డు గ్రహీతలు గురుస్వామి సుజాతలను ఘనంగా సన్మానించిన ముఖ్య అతిథులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,గ్రామ పెద్దలు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5వ తేదీన ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న దాసరి గురు స్వామిని, తెలుగు స్కూల్ అసిస్టెంట్ కొత్తపల్లి సుజాతను అల్లినగరం లోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,గ్రామ పెద్దలు శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కొమరోలు మండలం అల్లినగరంలోని మునుగునూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గురు స్వామి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి గురు స్వామికి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే అదే పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొత్తపల్లి సుజాత సేవలను కూడా గుర్తించిన విద్యాశాఖ అధికారులు ఆమెను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేశారు. ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో హెడ్మాస్టర్ దాసరి గురుస్వామికి తెలుగు స్కూల్ అసిస్టెంట్ కొత్తపల్లి సుజాతకు ఉత్తమ సేవ పురస్కారాలు అందించి సన్మానించారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం అల్లినగరం హైస్కూల్లో నిర్వహించిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నెలకుర్తి వెంకటనారాయణ అధ్యక్షత వహించగా ,ముఖ్య అతిథులుగా కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ,అల్లినగరం



సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ , తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి, అల్లినగరం హైస్కూలు యాజమాన్య కమిటీ అధ్యక్షులు స్వర్ణ ప్రవీణ్ ,కడప జిల్లా విశ్రాంత ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి మార్కా రెడ్డి, కొమరోలు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నాదెళ్ల సుబ్బరాయుడు, కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి ,విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి అమరేశ్వర రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునగనూరి సుబ్బారామయ్య ,స్థలదాత కుమార్తె మునుగనూరి సావిత్రి, కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య, కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ,అనుమల వీడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు, పొదిలి హెడ్మాస్టర్ రామాంజనేయులు, కొమరోలు మండల



విద్యాశాఖ అధికారులు కే వెంకటేశ్వర్లు ,బొర్రా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను పాఠశాల ముఖ ద్వారం వద్ద నుంచి వేదిక వద్దకు విద్యార్థినిల అభినయ నృత్యాలు, కోలాటాలు స్వాగత పాటలతో పూల వర్షం కురిపిస్తూ చేర్చారు. అనంతరం ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట నాయుడు, మండల అధ్యక్షురాలు అమూల్య ,కొమరోలు తెలుగుదేశం పార్టీ నేతలు ముత్తుముల సంజీవరెడ్డి, తదితరులు మాట్లాడుతూ హెడ్మాస్టర్ గా గురుస్వామి అల్లినగరం హై స్కూల్ అభివృద్ధికి ,విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ,దీనావస్థలో ఉన్న పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపి జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చారని అంటూ ఆయన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు గురు స్వామి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం కూడా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని అందువలన విద్యార్థులు మంచి విజ్ఞానవంతులై ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వారు కోరారు .ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్న మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఒంగోలుకు బహుదూరం లోను ,కడప జిల్లాకు కూడా దూరంలో ఉంటూ మారుమూల ప్రాంతంలో ఉన్న అల్లినగరం హై స్కూలుకు జిల్లా స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గుర్తింపు వచ్చేందుకు హెడ్మాస్టర్ గురుస్వామి ఆ పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో ఎనలేని సేవలు చేశారని తెలిపారు. విద్యారంగంలోనే కాకుండా క్రీడలు, రకాల పోటీలలో విద్యార్థులను తీర్చిదిద్ది వారు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందేందుకు తోడ్పాటు అందించారన్నారు. హెడ్మాస్టర్ గురుస్వామి గతంలో ఉపాధ్యాయునిగా పనిచేసే రోజుల్లో ఉత్తమ ఉపాధ్యాయునిగా, స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసే రోజుల్లో ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ గా అవార్డులు అందుకున్నారని, ప్రస్తుతం ఉత్తమ హెడ్మాస్టర్ గా అవార్డు అందుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఒకే పాఠశాల చెందిన ఇరువురికి జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పథకాలు లభించడం హర్షనీయమని కడప జిల్లా విశ్రాంత ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి మార్కా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గురు స్వామి ఆయన సతీమణిని, తెలుగు స్కూల్ అసిస్టెంట్ కొత్తపల్లి సుజాతను ముఖ్య అతిథులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ,గ్రామ పెద్దలు శాలువా పూలమాలలు, జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలకు జిల్లా స్థాయిలో రెండు ఉత్తమ సేవ పురస్కారాలు లభించడం తమ అందరికీ ఎంతో గర్వంగా ఉన్నదని ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను అభినందించి సన్మానించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో తాను పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని అందరి సహకారం కృషి ఫలితంగా తనకు ఉత్తమ సేవా అవార్డు లభించిందని అంటూ వారందరికీ గురు స్వామి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు గ్రహీత కొత్తపల్లి సుజాత కూడా ఆ పాఠశాలను ఉపాధ్యాయులకు గ్రామస్తులకు విద్యార్థులు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానంతరం సభకు హాజరైన వారికి విద్యార్థిని విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు రుచికరమైన భోజన సౌకర్యం కల్పించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ ,కోటేశ్వరరావు, చంద్రమోహన్, ప్రకాష్ రావు, గురువయ్య, సుజాత, సిబ్బంది బాలాజీ రసూల్ బి తదితరులు పాల్గొని ఆత్మీయ సన్మానం కార్యక్రమాలను నిర్వహించి, పర్యవేక్షించారు.

## మా సమస్యకు పరిష్కార మార్గం చూపించండి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం కు వినతి**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

నెలరోజుల నుండి అధికారులకు మా సమస్యలు వివరిస్తున్న పరిష్కారం కావడం లేదని కందుకూరు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాంకు 24,25 వార్డుల వాసులు తమ సమస్యలను బుధవారం వివరించారు. నివాసాల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఫలితంగా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నామని, వాసనకు ఆహారం తీసుకోలేకపోతున్నామని తమ ఆవేద నను వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ లో చెత్తా,చెదారం కాల్చిన సమయంలో పొగ ఊపిరి ఆడకుండా చేస్తున్నాయని, ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు వివరించిన ఫలితం లేదని వివరించారు. నివాస ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉండటంతో చెట్లు అడవిని మరిపించే విధంగా ఉన్నాయని ఫలితంగా పాములు,అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఆ ప్రాంతాలు మారాయని అధికారులు పరిశీలించిన చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను కందుకూరు అభివృద్ధి కమిటీ ముందుకు తీసుకెళ్లి అధికారులతో చర్చించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే శివరాం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వలన ప్రజలకు ఇబ్బందిగా ఉంటే నివాసాలకు దూరంగా డంపింగ్ యార్డ్ ఉండే విధంగా చూడాలని ఈ అంశాన్ని ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే,అధికారులు దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. అదేవిధంగా నివేషణ స్థలాల సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలపై గతంలో పన్ను విధించే ఆలోచన చేసిన కార్యరూపం దాల్చ లేదని ప్రస్తుతం అధికారులు దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేందుకు అభివృద్ధి కమిటీ ప్రయత్నిస్తుందని తెలిపారు. శివరాం వెంట కందుకూరు అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు కాకుమాని మాధవరావు, తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జనజాతి







**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని చిన్న గుడిపాడులోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్) పథకం అమలుపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా పాల్గొని, శాఖలు వారీగా చేపట్టిన పనులు, చర్యల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో గిరిజనులు , చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు , స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి మరియు టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్ ను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్ ను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగులాడేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులను క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓ లు పరిశీలించాలన్నారు. గిరిజనులు వంద శాతం ఆధార్ కార్డులు కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పీఎం జన్ మన్ పథకం లక్ష్యాన్ని, ముఖ్య ఉద్దేశ్యం ను గిరిజనులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో ఆర్డిటి ప్రత్యేక అధికారి శ్రీ కె. నాగరాజు, ఐటిడిఏ పీఓ శ్రీ సురేష్ కుమార్, డిటిడబ్ల్యూఓ శ్రీ జగన్నాధ రావు, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి వసుంధర, ఐసిడిఎస్ పిడి శ్రీమతి మాధురి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీ శ్రీనివాస ప్రసాద్, లీడ్ జిల్లా మేనేజర్ శ్రీ రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి సుభద్ర, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీ విద్యా సాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బురిడీ కొట్టించి సెల్ ఫోన్‌తో ఉడాయించిన దొంగలు


**ఫోన్ కాల్ చేసుకుంటామని సెల్ ఫోన్ తీసుకొని మోటార్ బైక్ పై పరార్.**

**ఖంగు తిన్న సెల్ ఫోన్ యజమాని.**

**కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లో సంఘటన**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 11**

సెల్ ఫోన్ యజమానిని బురిడీ కొట్టించి సెల్ ఫోన్ తో పరారైన ఇరువురు దొంగల ఉదంతం బుధవారం కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లో జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు బుధవారం మధ్యాహ్నం ఒక వ్యక్తి సెల్ ఫోన్ చేత పట్టుకుని తాటిచెర్ల మోటు లో రోడ్డు పక్కన నిలబడి ఉండగా, అదే సమయంలో మోటార్ బైక్ పై ఇరువురు యువకులు అతని దగ్గరికి వచ్చి మోటార్ బైక్ ఆపారు. తమ సెల్ ఫోన్ లో సిగ్నల్ సరిగా లేదని, అందువల్ల అర్జెంటు గా ఫోన్ చేయవలసి ఉన్నదని దయచేసి మీ ఫోన్ ఇవ్వండి అంటూ వారు సెల్ఫోన్ యజమానిని రిక్వెస్ట్ చేశారు .వారి ఆందోళనను నమ్మిన సెల్ ఫోన్ యజమాని తన సెల్ ఫోను వారికి ఇచ్చాడు. వెనుక ఉన్న వ్యక్తి సెల్ ఫోన్ తీసుకొని డయల్ చేసి మాట్లాడే ప్రయత్నం చేస్తుండగా, ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి వాహనాన్ని వేగంగా ముందుకు తరలించాడు. మోసాన్ని గ్రహించిన సెల్ఫోన్ యజమాని తన సెల్ ఫోన్ ఇవ్వాలంటూ ద్విచక్ర వాహనం వెంట పరుగు తీశాడు. అయితే అప్పటికే వారు అతి వేగంగా వాహనం నడుపుతూ పరారయ్యారు. దొంగల మాయ మాటలు నమ్మి మోసపోయి విలువైన సెల్ ఫోను పోగొట్టుకున్నానని సెల్ఫోన్ యజమాని వాపోయాడు. అందువల్ల అపరిచిత వ్యక్తుల మాటలకు మోసపోయి సెల్ ఫోన్లు ఇవ్వవద్దని పలువురు సూచిస్తున్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## వైసిపి కో కన్వీనర్ ఒంటేరు నాగేశ్వరావు పరామర్శించిన

# ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 11**

మండలంలోని హసనాబాద్ గ్రామంలో వైసీపీ కో–కన్వీనర్ ఒంటేరు నాగేశ్వరావును బుధవారం పరామర్శించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసీపీ నాయకులు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న నాగేశ్వరరావు. వైసీపీ నాయకులతో కలిసి నాగేశ్వరరావును పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వైసీపీ కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి. వైసిపి నాయకులు వైసీపీ నాయకులు గుమ్మా యలేష్. పెద్ద దోర్నాల ఉప సర్పంచ్ దూదేకుల రసూల్. మాజీ ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి. చిన్న గుడిపాడు సర్పంచ్ వల్లపునేని పవన్ కుమార్. చంద్రకాంత్ నాయక్. వెన్న వెంకటేశ్వర రెడ్డి మాజీ ఎంపీటీసీ రావిక్రింద రామారావు దొడ్డ కృష్ణారెడ్డి. వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మ మృతి పట్ల పుర ప్రముఖులు సంతాపం





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 11**

మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ (85) బుధవారం ఉదయం 11.30 కు మృతి చెందారు. వీరి అకాల మృతి పట్ల పట్టణ ప్రముఖులు పార్టీ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి చేరుకొని వారి బౌతికాయనికి సందర్శించి నివాళు లర్పించారు.ఆమె అంత్యక్రియలు గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ శివైక్యం



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 11**

మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ (85) బుధవారం ఉదయం 11.30 కు మృతి చెందారు. గత కొంత కాలంగా వైద్య సేవల కోసం ఆమె హైదారాబాద్ లో ఉంటున్నారు. నేటి సాయంత్రానికి చిలకలూరిపేటకు వారి మృతదేహాన్ని తీసుకురావడం జరుగుతుంది. రేపు ఉదయం (గురువారం) ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## పొదిలి వినాయక నిమజ్జనంలో పాల్గొన్న విఘ్నేష్ రెడ్డి





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పొదిలిలో బుధవారం నాడు జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విఘ్నేష్ రెడ్డి పాల్గొన్నారు పట్టణంలోని గుద్దేటి వారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపాన్ని సందర్శించిన విఘ్నేష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం జరిగిన నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న విఘ్నేష్ రెడ్డి, అక్కడి నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విఘ్నేష్ రెడ్డి పాల్గొని ఉట్టి కొట్టి అందరిని ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు ఏఐవైఎఫ్ చేయూత...

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 11**

వరద బాధితులకు ఏఐవైఫ్ చేయూతనిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మాజీనాయకులు దోనెపూడి శంకర్,రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు.ఏఐవైఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిసీఐ సుభాని ఆద్వర్యంలో 20 వేల రూపాయలు విలువైన బిస్కెట్లు, వాటర్ బాటిల్స్, బ్రేడ్స్ ను ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ కు అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వరద సహాయక ప్రాంతాలలో అఖిల భారత యువజన సమాఖ్య ఎ ఐ వై ఎఫ్ నాయకులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారనీ గత 10 రోజులుగా విజయవాడ నగరంలో పలు ప్రాంతాలలో వరద బాధితులకు అండగా నిలిచి మంచినీరు,పాలు, మెడిసిన్, భోజనం పంపిణీ చేశారని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి ఆద్వర్యంలో ఇప్పటివరకు 35 వేల రూపాయలు విలువైన బిస్కెట్లు, వాటర్ బాటిల్స్, బ్రెడ్డ్స్ సహాయం చేయడం జరిగిందని అందరూ ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభానీ, జిల్లా అధ్యక్షులు లంకా



గోవింద రాజులు, షేక్ బాజి, సీపీఐ నాయకులు బుట్టి రాయప్ప, కొట్టు రమణారావు తాడి పైడియ్య పాల్గొన్నారు.

## ఆమందూరులో పోషకాహార మాసోత్సవాలు..



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 11**

ఏర్పేడు మండలం ఆమందూరు సచివాలయం పరిధిలో అంగన్వాడి పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ మందూరు సచివాలయం పరిధిలోని నచ్చనేరి, నాగంపల్లి ,ఆమందూరు, బీసీ కాలనీల అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.. పోషకాహార మాసొస్తవాల్లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం వలన పిల్లలు బాలింతలు గర్భవతులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.. ప్రతి ఒక్కరూ పోషకాహారం ఆవశ్యకత గురించి తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని లబ్ధిదారులందరూ అందుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో మరో ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి నాగంపల్లి అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి నచ్చని అంగన్వాడీ కార్యకర్త ధనమ్మ ఆ మందులు అంగన్వాడీ కార్యకర్త సుమతి బీసీ కాలనీ అంగన్వాడీ కార్యకర్త సునీత తో పాటు ఉపాధ్యాయులు కాటముని, సిఆర్పి మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు నియోజకవర్గ బలిజసంఘం అధ్యక్షులుగా వి.ఎం.రూపేష్ ఏకగ్రీవం

**పలమనేరు సెప్టెంబరు 11,(పెన్ పవర్)**

పలమనేరు నియోజకవర్గ బలిజసంఘం అధ్యక్షులుగా వి.ఎం.రూపేష్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు. పట్టణంలోని పి.జే.సీ కళ్యాణమండపం వద్ద బుధవారం బలిజ అభ్యుదయ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా వి.ఎమ్ రూపేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు సుధాకర్,ప్రెసిడెంట్ పి.జె.సి.బాబు, కార్యదర్శి కిరణ్ ఎన్నిక కాగా కార్యక్రమంలో డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్,ఏకే మూర్తి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు జయశంకర్,పి.పి.ఎస్. కార్యదర్శి నరసింహులు,బలిజ సంఘం సభ్యులు అందరూ కలిసి సరస్వతి హోటల్ అధినేతను బలిజ సంఘం అధ్యక్షులుగా వి.ఎం.రూపేష్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ... బలిజ అభ్యుదయ సేవా సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.సంఘం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. సంఘం అనుకున్న లక్ష్యాల



ను సాధించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజా, రఘు,సుబ్బనాగయ్య,జనార్ధన్, అరుణ్, చైతన్య మోహన్, అమ్ములు, కోటి, దైవప్రసాద్, హేమంత్,హేమగిరి, శ్యామ్,కిషోర్,శ్రీధర్, రవి, శంకరన్న, జగదీష్,సుబ్రహ్మణ్యం,గణేష్,రామ్ జయం,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి కాంట్రాక్టు లెక్చరర్ల వినతి



**పలమనేరు సెప్టెంబరు 11,(పెన్ పవర్)**

పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు లెక్చరర్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డిని కలసి బుధవారం వినతిపత్రం అందజేశారు.కాంట్రాక్టు లెక్చరర్ల రెగులరైజేషన్ అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన్ను కోరారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనవంతు సాయం తప్పక చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు గురు ప్రసాద్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నాగేంద్ర కుమార్ లింగమయ్య,సురేష్, నూర్జాన్ ఉమామహేశ్వరి తదితరులున్నారు.

## జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**పలమనేరు సెప్టెంబరు11,(పెన్ పవర్)**

పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో బుధవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని సబ్.డి.ఎఫ్.ఓ వేణుగోపాల్,ఎఫ్.ఆర్.ఓ.శివన్నల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ... అటవీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ విధినిర్వహణలో ఎంతోమంది అమర వీరులయ్యారని అలాంటి వారిని ప్రతి సంవత్సరం సంస్మరణ దినోత్సవం సందర్భంగా గుర్తుచేసుకోవడం విధితమేఅన్నారు. అలాంటి వారి ఆత్మకు శాంతి కలగాలని ఆభగవంతుని ప్రార్థించామన్నారు. అయితే అటవీ ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలని లేనిచో అనుకోని ప్రమాదాలు జరుగుతాయన్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో ఉన్న సంపదతో పాటు వన్యప్రాణులను కూడా కాపాడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు.అటవీ ప్రాంతంలోకి వెళ్లేటప్పుడు ఏనుగులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటించాలన్నారు. మనల్ని నమ్ముకొని కుటుంబ సభ్యులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. మనల్ని మనం రక్షించుకొని జంతువులను,అటవీ సంపదను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అటవీ శాఖలో పనిచేస్తూ చనిపోయిన వారి ఆత్మకుశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం కూడా పాటించారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఆర్.ఓ. వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్.ఎస్.ఓ లు సురేంద్ర, అరుణ్ భాష, గార్డు రాధాకృష్ణ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితుల సహాయార్థం రూ. 10వేలు అందించిన రైతు

**పలమనేరు సెప్టెంబరు 11, (పెన్ పవర్)**


వరద బాధితుల సహాయార్థం ఓసామాన్య రైతు రూ. 10వేల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ కు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పలమనేరు మండలం టీ.వడ్డూరు పంచాయతీ బెరపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి అనే రైతు వరద బాధితులకు తన వంతు సాయంగా రూ.10 వేల చెక్కును స్థానిక టీడీపీ



కార్యాలయానికి చేరుకొని మండల నాయకులకు అందించారు.ఈ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి పంపాలని ఆయన కోరారు. ఓసామాన్య రైతుగా ఉండి బాధితులకు తన వంతుగా సాయం అందించడం పట్ల పలువురు ఆయన్ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి,నాయకులు స్వతంత్ర బాబు,రామ చంద్ర తదితరులు ఉన్నారు.

# సంజీవరెడ్డి నగర్లో వైభవంగా ముగిసిన గణేష్ ఉత్సవాలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**రికార్డు స్థాయిలో పలికిన స్వామి వారి లడ్డు**
**వేలం పాటలో రూ. 1,51,116/- కు స్వామి వారి లడ్డును దక్కించుకున్న అబ్బు ఓబయ్య**





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు11**

గిద్దలూరు పట్టణంలో, సంజీవరెడ్డి నగర్ లో హెచ్ డి యఫ్ సీ బ్యాంకు వద్ద గత 5 రోజులుగా జరుగుతున్న గణేష్ ఉత్సవాలు బుధవారంనాటి తొ ఘనంగా ముగిశాయి. కమిటీ సభ్యులు ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమాలు భక్తుల ను అలరించాయి ఈ సందర్బంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో అబ్బు ఓబయ్య రూ.1,51,116/- కు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం స్వామిని అలంకరించిన వాహనంపై ఉంచి శోభాయాత్ర నిర్వహిచి గంగమ్మ ఒడికి చేర్చారు ఈయాత్రలో కనకతప్పెట్లు డీజే వివిధ నృత్యాలు అలరించాయి గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోషణ మాసోత్సవాలపై విద్యార్థినీలకు అవగాహన



**పలమనేరు సెప్టెంబరు 11, (పెన్ పవర్)**

మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా బాలికోన్నత పాఠశాల నందు ఐ.సి.డి.ఎస్ శాఖ మరియు వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా పీఎం పోషణ మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మాట్లాడుతూ.. బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అలాగే బాల్యవివాహాల పైన అవగాహన కలిగి, 21 సంవత్సరాలు వయస్సు పూర్తిఅయినపుడు మాత్రమే వివాహం చేసుకోవాలని అన్నారు.సమాజంలో మెలుకువగా వెలగాలని గుడ్ టచ్ అలాగే బ్యాడ్ టచ్ అవగాహన కలిగి ఉండాలని,ఒంటరిగా ఎక్కడ కూడా తిరగకూడదని మంచి అలవాట్లతో మెలగాలని పౌష్టికాహారం తీసుకుని హిమోగ్లోబిన్ శాతము 13కు పైన ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అలాగే మంచి అలవాట్లతో వ్యక్తిగత పరిశుభ్రత అలాగే పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల మంచినీటి నిల్వలు మురికినీటి నిల్వలు లేకుండా చూడాలని డెంగ్యూ మలేరియా లేని సమాజాన్ని నిర్మించుటలో ప్రతి ఒక్క విద్యార్థి నడుం బిగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నిరంజన్, మరియు ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ నజ్మా,ప్రధానోపాధ్యయురాలు లతా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# "గరుగుబిల్లి తహశీల్దారును సస్పెండ్ చేయాలి"

## శివ్వాం దళితుల భూమి సమస్యను పరిష్కారం చేయాలి -వ్య.కా.సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా









**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 11**

శివ్వాం గ్రామం దళితులు గత కొన్నాళ్లుగా సాగు చేసుకున్న భూమిపై పెత్తందార్లకు అనుకూలంగా గరుగుబిల్లి మండల తహసీల్దార్ కలెక్టరుకు, బాధితులకు అందించిన నివేదికలో చాలా అవకతవకలు ఉన్నాయని, ఇది చాలా మోసపూరిత నివేదికని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం. కృష్ణమూర్తి అన్నారు. వ్యవసాయ కార్మిక, కెవిపిఎస్, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మొదటగా స్థానిక సుందరయ్య భవనం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి సర్వే సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డు కమిషనర్ రాసిన ఉత్తరం ఆర్డీవో నివేదిక, గరుగుబిల్లి మండల తాసిల్దార్ నివేదిక బాధితులకు అందిన ప్రకారం మండల తహసిల్దార్ నివేదికలో అవాస్తవాలతో కూడుకొని ఉందని తెలిపారు. తాసిల్దార్ ఇచ్చిన నివేదికలో ఎస్ఎఫ్ఏలో దళితుల పేర్లు నమోదై ఉన్నాయని, నోషనల్ ఖాతాలో కూడ వీరి పేర్లు ఉన్నాయి తప్ప డి.పట్టాలు ఇవ్వలేదని కావున, వీళ్లకు ఎటువంటి ఆధారాలు లేవని తాసిల్దార్ నివేదికలో పేర్కొన్నారని అన్నారు. డి.పట్టాలు దళితులకు ఇవ్వకపోతే గుండ్రెడ్డి సుబ్బనాయుడు తదితరులు దళితులపై ఇంజక్షన్ ఆర్డర్ కోరుతూ కోర్టుకు ఎందుకు వెళ్లినట్లని వాపోయారు. ఎస్ఎఫ్ఏలో స్పష్టంగా నమోదు చేసి ఉందని, దళితుల సాగులో ఉన్నట్లు వన్ బి లో కూడా నమోదయి ఉందని తెలిపారు. ఇవన్నీ అబద్ధాల లేదా దళితులే రెవెన్యూ రికార్డులు రాసుకున్నారా అని ప్రశ్నించారు. ఆ వాస్తవాలను కప్పి పెట్టేందుకు తాహసిల్దారు ఈ విధంగా నివేదికను పొందుపరిచారని, కోర్టు వివాదంలో ఉన్న 22.80 ఎకరాలకు బదులు 36 సర్వే నెంబరు చూపిస్తున్నారని, కోర్టు వివాదంలో ఉన్న సర్వే నెంబరు 28, 30 తప్పించి 36 సర్వే నెంబర్ను చూపిస్తుండడం విడ్డూరమని, సర్వే నెంబర్లు 36 వివాదంలో ఉంటే గత కొన్నేళ్ల క్రితం ఆ భూమికి ఢీ పట్టాలు ఎలా అందించారని మండిపడ్డారు. అలాగే వివాదంలో ఉన్న 20 ఎకరాల భూముల్లో గొర్రెల సత్యం మరో ముగ్గురు ఉన్నారని తాసిల్దారు నివేదికలో ఉన్నాయని, దళితులు జోన్ 19 నుండి 25 వరకు 7 రోజులు భూమిని దున్ని, వరి నారు వేసిన విషయము అందరికీ తెలుసని, రెండు రోజుల తర్వాత పెత్తందారులు 100 మందిని తీసుకువచ్చి దళితులపై దాడి చేయడం దానికి గరువుబిల్లి స్టేషన్ ఎస్ఐ, ఏఎస్ఐలే సాక్ష్యమని అన్నారు. నిజంగా గొర్రెల సత్యం మరో ముగ్గురు ఆ భూమిలో సాగు చేస్తుంటే దళితులు వారం రోజులు సాగు చేస్తున్న ఎందుకు అడ్డుకోలేదని నిలదిశారు.

ఇదంతా దళితులపై కుట్రపూరితమైన దాడి గనుక ఏ రెవెన్యూ అధికారి ఆ గ్రామానికి ఇంతవరకు వెళ్ళలేదని అన్నారు. తాసిల్దార్ వెళ్ళకపోవడం చట్టరీత్యా నేరం కూడా 2014లో హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ప్రక్కన పెట్టిన దగ్గర నుండి దళితులే ఆ భూమి సాగు చేసుకుంటున్నారని, తాహసిల్దార్ పెత్తందార్లతో కుమ్మకైన కారణంగా తమకు తప్పుడు నివేదిక ఇచ్చి తమరని తప్పుతావ పట్టించారని మేం భావిస్తున్నాము అన్నారు. కనుక తమకు తప్పుడు నివేదిక ఇచ్చి తప్పుతావ పట్టించిన గరుగుబిల్లి మండల తహసీల్దార్ను సస్పెండ్ చేసి, తగు చర్యలు చేపట్టి, దళితులకు న్యాయం చేయాలని, అలాగే దళితులకు కులం పేరుతో తిట్టి దాడి చేసిన పెత్తందాలను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టప్రకారం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేగిడి ఎల్లమ్మ, యచ్చుట కిరమ్మ, రేగిడి అప్పలస్వామి, తెర్లింగి లక్ష్మణరావు మరియు ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సీఐటీయూ నాయకులు బి.సూరిబాబు, జి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వి.డి.వి.కెల ఉత్పత్తులకు మార్కెటింగు కల్పించాలి... కలెక్టర్ శ్యామ్ ప్రసాద్







**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 11**

వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగు సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జీవనోపాదుల కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వన్ దన్ వికాస్ కేంద్రాలు (వి.డి.వి.కె) ద్వారా మార్కెటులో డిమాండు ఉన్న వస్తువులను తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారుచేయాలని తెలిపారు. జిల్లాలో గల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహలకు కావలసిన వస్తువులను వన్ దన్ వికాస్ కేంద్రాలు (వి.డి.వి.కె), స్వయం సహాయక సంఘాల ద్వారా సరఫరా చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వాటికి సరఫరా చేయుటకు అవకాశం గల వస్తువులను గుర్తించాలన్నారు. వన్ దన్ వికాస్ కేంద్రాలు (వి.డి.వి.కె) జిల్లాలో లభ్యం అవుతున్న అన్ని పంటలు కొనుగోలుతో పాటు పాడిపశువుల నిర్వహణ, దర్జీ పని, సివిల్ కాంట్రాక్ట్ పనులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ వంటి బహుముఖ పనులు చేపట్టవచ్చని ఆయన అన్నారు. వి.డి.వి.కెలను సంఘటిత రంగంగా తీర్చిదిద్దాలని ఆయన ఆదేశించారు. లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. ఐటీడీఏ, జిల్లా పరిశ్రమల శాఖ, నాబార్డు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ, మెప్మా, చేనేత - జౌళి శాఖ తదితర విభాగాలు తమ పరిధిలో ఉపాధి అవకాశాలు కల్పనను అన్ని వనరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేకంగా మహిళలకు ఆసక్తి గల రంగాల్లో శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. గుమ్మలక్ష్మీపురం వైటిసిలో 30మందికి కుట్టుమిషను, బ్యుటీషియన్ కోర్సు శిక్షణ కొరకు అభ్యర్థులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్) క్రింద సవర కళలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ అనంతరం వారు రూపొందించే కళాఖండాలకు మార్కెంటింగు అవగాశాలు కల్పించాలని, అందుకు లేపాక్షి, ఆన్లైన్ మార్కెటింగు వినియోగించుకోవాలని ఆదేశించారు. జీవనోపాధులలో భాగంగా ప్రతి వారం కొన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం, జాబ్ మేళాలు ఎక్కువగా నిర్వహించడం, అన్ని దుకాణాలకు మన ఉత్పత్తులు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు జరగాలని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెరిగేలా సేవలందించాలి

## ప్రతి బాలికకు ఎనీమియా పరీక్షలు నిర్వహించాలి-కలెక్టర్ శ్యామ్ ప్రసాద్









**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబరు 11**

ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం కలిగేలా, నాణ్యమైన వైద్య సేవలందించాలని, జిల్లాలో 10 నుండి 19 సంవత్సరాల వయస్సుగల బాలికలు అందరికీ రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వైద్యశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యశాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెంచాలని తెలిపారు. పేషంట్లకు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. ఆరవతరగతి నుండి డిగ్రీ చదువుతున్న ప్రతి విద్యార్థినికి వారంరోజులలో ఎనీమియా పరీక్షలు నిర్వహించి రికార్డు మెయింటైన్ చెయ్యాలని, అవసరమైన వారికి చికిత్స అందించాలని తెలిపారు. ఎనీమియా రహిత జిల్లాగా మార్చాలని తెలిపారు. ఎనీమియా నివారణలో చక్కగా పనిచేసిన ఆశ వర్కర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు యివ్వడం జరుగుతుందన్నారు. మాతృత్వమరణాలు నివారించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల ఎ.ఎన్.ఎం., ఆశ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి కేసును కూడా హైరిస్క్ కేసుగా పరిగణించి పర్యవేక్షించాలని తెలిపారు. మాతృత్వ మరణాలు సంబవించిన యెడల విచారణ జరిపి అందుకు బాద్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన దంపతులు, గర్భిణీలు, తల్లి బిడ్డల వివరాలను సంబంధిత యాప్ నందు నమోదుచేయాలని, దీనిని నూరు శాతం వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాదులు ప్రభలకుండా పారిశుధ్యం కార్యక్రమాలు విస్తృతం చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, సీజనల్ వ్యాదులు, పారిశుద్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దోమలు వృద్ధిచెందే ప్రదేశాలను గుర్తించి గంబూషియా చేపలు వదిలిపెట్టాలని తెలిపారు. సికిల్ సెల్ కార్డులు పంపిణీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. కార్డులు పంపిణీ తీరును పరిశీలిస్తూ దోనుబాయి పి.హెచ్.సి. పరిధిలోని పాలక దుర్గారావు కుటుంబంతో జిల్లా కలెక్టరు స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలు గూర్చి వాకబుచేసారు. కార్డు ఉపయోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, తరువాత తరంలో సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి కె. విజయపార్వతి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంటు బి. వాగ్దేవి, జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, డిఎల్ఎటిఓ డా. వినోద్ కుమార్ ఇతర అధికారులు హాజరైనారు.

# జాబ్ మేళా పోస్టర్ను విడుదల చేసిన ఎం.ఎల్.ఎ జయ కృష్ణా



**పాలకొండ పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పాలకొండలో మెగా; జాబ్ మేళాను ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ; తెలిపారు. ఈ మేరకు బుధవారం పాలకొండలో పోస్టర్ ను విడుదల చేసారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా పది , ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ , ఎంఎస్సీ విద్యార్హతలు కలిగి, 18 నుండి 30 స%ళి%వత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులన్నారు. జాబ్ మేళా 17వ తేదీ ఉదయం 9 గంటల నుండి పాలకొండ శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో; జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళకు 16 కంపెనీల; ప్రతినిధులు హాజరవుతున్నారని, 1050 పోస్టులు ఆయా కంపెనీలలో భర్తీ చేస్తున్నారని ఆయన తెలిపారు. మేళాలో పాసి సెట్టర్ బిజినెస్ సొల్యూషన్స్, ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, ఎంఎన్ సి కంపెనీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, హెటిరో డ్రగ్స్, వింటా ల్యాబ్స్, వశిష్ఠ లైఫ్ సైన్సెస్, పేటియం, అడికో, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ (ఎస్ బిఐకార్డ్స్),;; అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్పోర్ట్, ఫ్లిప్ కార్డ్, కె ఎల్ గ్రూప్ - అమెజాన్ కంపెనీ లు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ కంపెనీలు కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ కెమిస్ట్, ట్రైనీ కెమిస్ట్, ట్రైనీ ఆపరేటర్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, పికింగ్ అండ్ ప్యాకింగ్, ప్రొబేషనరీ ఆఫీసర్, టెలి కాలర్స్ - ఎగ్జిక్యూటివ్, ఫార్మసీస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్, ఫార్మసీ అసిస్టెంట్, డ్రైవర్, క్లర్క్, వెహికల్ హెల్పర్ తదితర పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆయన వివరించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను వెబ్ సైట్ లో విధిగా నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావాలని ఆయన అన్నారు. వివరాలకు 6301275511, 7993795796 ఫోన్ నంబర్లకు సంప్రదించ వచ్చని తెలిపారు.

# ముంపు ప్రాంతాలకు గంగాధర్ విజయలక్ష్మి రూ. 10.000 సహాయం

**బొబ్బిలి పెన్ పవర్ సెప్టెంబర్ 11**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు విజయవాడ వరద ముంపు ప్రాంతాలకు జనసేన పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షుడు గంగాధర్ విజయలక్ష్మి బాబు మౌర్య పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబి నాయనా పిలుపుమేరకు పదివేల రూపాయలు సీఎం సహాయ నిధికి వరద బాధితుల సహాయార్థం అందజేశారు.



